## 45- మత్తు సేవించుట నిషిద్ధం

﴿إِنَّمَا الْخَمْرُ وَالْمَيْسِرُ وَالأَنْصَابُ وَالأَزْلاَمُ رِجْسٌ مِّنْ عَمَلِ الشَّيْطَانِ فَاجْتَنِبُوهُ﴾ المائدة:٩٠

**విశ్వాసులారా! సారాయి, జూదము, విగ్రహాలు, పాచికల ద్వారా జోస్యం. ఇవన్నియు అసహ్యకరమైన షైతాను పనులు. వాటిని విసర్జించండి.** (5: మాఇద: 90).

عن ابن عمر رضي الله عنه قال: قال رسول الله ﷺ: **كل مسكر خمر وكل مسكر حرام، ومن شرب الخمر في الدنيا فمات وهو يدمنها ولم يستب، لم يشربها في الآخرة**

ప్రవక్త ﷺ ఉపదేశించారని, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"ప్రతి మత్తుగల వస్తువు మధ్యపానం. ప్రతి మత్తుగల వస్తువు నిషిద్ధం. ఇహలోకములో మధ్యపానం సేవించినవాడు దానికి బానిస అయినవాడు క్షమాపణ కోరక ముందే చనిపోయినచో, పరలోకంలో దాన్ని నోచుకోలేడు".** (ముస్లిం).

عن جابر رضي الله عنه قال: قال رسول الله ﷺ: **كل مسكر حرام، إن على الله عهدا لمن شرب المسكر أن يسقيه من طينة الخبال، قالوا: يا رسول الله وما طينة الخبال؟ قال: عرق أهل النار أو عصارة أهل النار**

ప్రవక్త ﷺ ఇలా ఆదేశించారని, జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"ప్రతి మత్తుగల వస్తువు నిషిద్ధం. నిశ్చయంగా మత్తు సేవించినవ వారికి అల్లాహ్ 'తీనతుల్ ఖబాల్' త్రాగిస్తానని నిశ్చయించాడు".** 'తీనతుల్

ఖబాల్' అంటేమిటి ప్రవక్తా? అని అక్కడున్నవారడిగారు. "**నరకవాసుల చెమట లేక వారి చీము**[1]" అని జవాబిచ్చారు ప్రవక్త ﷺ. (ముస్లిం).

عن طارق بن سويد ﵁ أنه **سأل النبي ﷺ عن الخمر فنهاه، فقال: إنما أصنعه للدواء؟ فقال: إنه ليس بدواء، ولكنه داء**

తారిఖ్ బిన్ సువైద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: తను ప్రవక్త ﷺ తో మధ్యపానం విషయంలో ప్రశ్నించారు, అయితే ప్రవక్త ﷺ నివారించారు. 'నేను ఔషధం కొరకు తయారు చేస్తాను' అని అంటే ప్రవక్త ﷺ "**అది ఔషధం కాదు, వ్యాధి**" అని నచ్చజెప్పారు. (ముస్లిం).

عن عبد الله بن عمر ﵁ قال : قال رسول الله ﷺ: **من شرب الخمر في الدنيا لم يقبل الله له صلاة أربعين صباحا، فإن تاب تاب الله عليه فإن عاد لم يقبل الله له صلاة اربعين صباحا، فإن تاب تاب الله عليه، فإن عاد لم يقبل الله له صلاة أربعين صباحا، فإن تاب تاب الله عليه، فإن عاد الرابعة لم يقبل الله له صلاة أربعين صباحا، فإن تاب لم يتب الله عليه وسقاه من نهر الخبال**

ప్రవక్త ﷺ ఇలా బోధించారని, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**ఇహలోకములో మధ్యపానం సేవించేవారి 40రోజుల నమాజు స్వీకరించబడదు. అతడు తౌబా చేస్తే అల్లాహ్ అతన్ని మన్నిస్తాడు. తిరిగి అదే అలవాటుకు లోనయితే 40 రోజుల నమాజు స్వీకరించబడదు. మళ్ళీ తౌబా చేస్తే అల్లాహ్ అతన్ని మన్నిస్తాడు. తరువాత తిరిగి అదే పని చేస్తే అతని 40 రోజుల నమాజు స్వీకరించబడదు. ఇక నాల్గవసారి కూడా అతడు తిరిగి అదే పని చేశాడంటే అతడు తౌబా చేసినా అల్లాహ్ అతన్ని మన్నించడు. అతనికి నరకంలో 'ఖబాల్' నది యొక్క (చెముట, చీము) త్రాగిస్తాడు**". (తిర్మిజి).

---

1 అరబీ పదం 'ఉసార' ఉంది. దీని భావం నరకవాసుల చీము, రక్తము ఇంకా శరీరము నుండి వెళ్ళే చెడు పదార్థం అనీ కొందరు పండితులు చెప్పారు

## విశేషాలుః

1– మద్యం సేవించుట నిషిద్ధం.

2– సేవించేవారికి కఠిన శిక్ష ఉంది.

3– అది వ్యాధి, ఔషదం కాదు.